# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

**పత్రికా ప్రకటన.** **తేదీ.03.09.2025.**

## సైబర్ క్రైమ్, డిజిటల్ అరెస్ట్ జరగకుండా నిరోధించిన బ్యాంకు అధికారి మరియు సిబ్బందిని సత్కరించిన నగర పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్. వి. రాజ శేఖర బాబు ఐ. పి. ఎస్ గారు.

సమాజంలో వివిధ రకాల సైబర్ నేరాలు జరుగుతున్నాయి, నేరాలు జరిగిన తరువాత దర్యాప్తు చేసేకంటే, అవి జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మరియు సైబర్ ద్వారా జరిగే నేరాల గురించి అవగాహన కల్పించడం ద్వారా నేరాలకు అడ్డుకట్ట వేయాలనే ప్రధాన ఉద్దేశ్యంతో పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఐ.పి.ఎస్.,గారి స్వీయ పర్యవేక్షణలో పోలీస్ అధికారులు మరియు సిబ్బంది డిజిటల్ అరెస్ట్, సైబర్ నేరాలను అరికట్టి ప్రజలందరిని సైబర్ సిటిజన్స్ గా తయారు చేయాలనే లక్ష్యంతో బృహత్తర ప్రణాళికను సిద్ధం చేయడం జరిగింది.

దీనిలో బాగంగా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం కాన్ఫరెన్స్ హాలు నందు కమీషనరేట్ పరిధిలోని అన్ని బ్యాంకుల అధికారులతో కో-ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించి సైబర్ నేరగాళ్లు "డిజిటల్ అరెస్ట్" పేరుతో అధికారులుగా నటిస్తూ నకిలీ ఫోన్ కాల్స్, వీడియో కాల్స్ ద్వారా కస్టమర్లను భయబ్రాంతులకు గురి చేసి వారు మాదకద్రవ్యాలు, మనీలాండరింగ్ కేసుల్లో వారి ప్రమేయం ఉన్నట్లు నమ్మించి అమాయకులను మోసం చేస్తున్నారు. ఆపరాద రుసుము చెల్లించమని బెదిరించి డబ్బులు ట్రాన్స్ఫర్ చేయిస్తున్నారని, మోసపోతున్న అమాయకులు బ్యాంకు కు వచ్చి వారి సేవింగ్స్ అకౌంట్ నుండి ఇతర రాష్ట్రాల కరెంటు అకౌంట్ కు ట్రాన్స్ఫర్ చేయాలనీ బ్యాంకు అధికారులను అడిగినప్పుడు అటువంటి సందర్భాలలో బ్యాంకు వారు పోలీస్ వారు ఇచ్చిన ప్రశ్నవళి వారికి వివరించి తదుపరి పూర్తి వివరాలను సేకరించి పోలీస్ వారికి తెలియజేసినప్పుడు ఇటువంటి నేరాలను నిరోధించడానికి అవకాశం ఉంటుంది. కావున ఈ విషయం లో బ్యాంకర్స్ సహకారం అవసరం అని తెలియజేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో కె.డి.సి.సి. బ్యాంక్ విశ్రాంత ఉద్యోగి చలసాని పూర్ణ చంద్ర రావు (74 సం.)ను డిజిటల్ అరెస్టు పేరుతో 72 గంటలు పాటు వేధించారు. వారి ఒత్తిడికి భయపడి విశ్రాంత ఉద్యోగి KDCC బ్యాంకు విజయవాడ బ్రాంచ్ లో గల తన డిపాజిట్లను రద్దు చేసుకుని రూ. 12 లక్షలను సైబర్ నేరగాళ్ల ఖాతాకు బదిలీ చేయాలని బ్యాంక్ సిబ్బందిని కోరగా వారు వెంటనే సదరు బ్రాంచ్ బ్యాంకు మేనేజర్ అయిన ఎ. రమ్య కృష్ణ గారికి అనుమానం వచ్చి సదరు వ్యక్తికి పోలీస్ వారు ఇచ్చిన ప్రశ్నవళిని చదివి వినిపించి నచ్చ జెప్పే ప్రయత్నం చేసినా వినకపోవడంతో సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ శ్రీ గుణరామ్ గారికి

విషయం చెప్పగా వెంటనే సి.ఐ గారు సదరు బ్యాంకు కు చేరుకుని సదరు విశ్రాంత ఉద్యోగికి నచ్చ జెప్పి అవగాహన కల్పించడం జరిగింది.

ఈ నేపథ్యంలో ఈ రోజు పోలీస్ కమిషనర్ వారి కార్యాలయం నందు బ్యాంకు అధికారులు సత్వరమే స్పందించి ఒక నేరం జరుగకుండా చేసిన విజయవాడ కె.డి.సి.సి. బ్యాంక్ మేనేజర్ ఎ. రమ్య కృష్ణ గారిని, బ్యాంకు సిబ్బందిని పోలీస్ కమిషనర్ గారు శ్రీ. ఎస్. వి. రాజ శేఖర బాబు ఐ. పి. ఎస్. గారు సత్కరించి అభినందనలు తెలియజేసినారు.

ఈ నేపథ్యంలో పోలీస్ కమిషనర్ గారు మాట్లాడుతూ.... సైబర్ నేరాలు జరగకుండా ఉండాలంటే బ్యాంక్ అధికారుల సహకారం ఎంతో అవసరం అని, ఈ విధంగా ప్రతి బ్యాంకు అధికారి తన బ్యాంకుకు కంగారుగా వచ్చిన వ్యక్తులు తమ ఖాతాల నుండి వేరొకరి కరెంటు ఖాతాలకు అధిక మొత్తంలో డబ్బులు పంపిస్తున్న సమయంలో పోలీసు వారిచ్చిన ప్రశ్నావళిని చదివి వినిపించడం ద్వారా సైబర్ నేరాలను అరికట్టవచ్చని ఈ కార్యక్రమంలో బ్యాంకర్లు అందరూ బాగస్వాములు కావాలని, భవిష్యత్తులో మరెవ్వరూ ఇలా మోసపోకుండా బ్యాంకు అధికారులు అందరూ పైన తెలిపిన విధంగా పోలీస్ వారితో సమన్వయంగా ఉంటూ ఇటువంటి సైబర్ నేరాలు జరుగకుండా పాటుపడాలని కోరినారు.

* * *